# మీసములు గడ్డములు తీసివేయుట బోధకులకు తగునా ?

**Is it right for a preacher to marr Beard and Mostaches?**

**స్త్రీ పురుషవేషము వేసికొనకూడదు, పురుషుడు స్త్రీ వేషము ధరింపకూడదు, ఆలాగు చేయువారందరు నీ ఎలోహీం అయిన యావెకు హేయులు**
ద్వితీయోప 22:5.
- నీ గడ్డపు ప్రక్కలను గొరగకూడదు లేవీ 19:27
- గడ్డపు ప్రక్కలను క్షౌరము చేసికొనరాదు లేవీ 21:5

**బైబిల్లో భక్తులందరికీ మీసములు గడ్డములు ఉన్నవి**

1. ఎజ్రాకు మీసము గడ్డము ఉన్నది ---------- ఎజ్రా 9:3
2. యెహెజ్కేలుకు మీసము గడ్డము ఉన్నది ----- యెహెజ్కేలు 5:1
3. అహరోనుకు మీసము గడ్డము ఉన్నది ------- కీర్తనలు 133:2
4. దావీదుకు మీసము గడ్డము ఉన్నది -------- 1 సమూ 21:13
5. మెఫీబోషెతుకు మీసము గడ్డము ఉన్నది ---- 2సమూ 19:24
6. అపోస్తలులు అందరికీ మీసములు గడ్డములు ఉన్నవి 1 కొరింథి 11:1
7. మన రక్షకుడైన మెస్సీయకు మీసము గడ్డము ఉన్నది యెషయా 50:6

అసలు మీసము గడ్డము మగవానికి లేకపోవడం చాలా అవమానకరమైన విషయమని బైబిలు బోధిస్తుంది 2 సమూ 10:4,5, 1దిన 19:4,5 చదువుదాం "అంతట హానూను దావీదు పంపిన సేవకులను పట్టుకొని సగము గడ్డము గొరిగించి, వారు తొడుగుకొనిన బట్టలను నడిమికి పిఱ్ఱలమట్టుకు కత్తిరించి వారిని వెళ్ళగొట్టెను. ఈ సంగతి దావీదునకు వినబడినప్పుడు ఆ మనుష్యులు బహుసిగ్గునొందిరని వారిని ఎదుర్కొనుటకై మనుష్యులను పంపించి - మీ గడ్డములు పెరుగువరకు యెరికో పట్టణమందు ఆగి అటుతరువాత రండని వారితో చెప్పుడనెను.

మీసములు గడ్డములు గొరిగించుకొనుట లేక గొరుగుకొనుట సిగ్గుకరమైన/లజ్జాకరమైన విషయమని బైబిలు బోధిస్తున్నది. నేటి బోధకులకు మరి సిగ్గు/లజ్జ అనిపించుటలేదా?

నాశనము కలిగినపుడు, విచారములో ముంచబడినపుడు మోయాబీయులు గడ్డము గొరిగించుకున్నారు. యెషయా 15:1,2 అటులనే చెరలోనికి పోయేముందు (యిర్మీయా 41:5) శిక్ష కలుగునపుడు (యిర్మీయా 48:37) గడ్డములు కత్తిరించుకున్నారు. గడ్డపు ప్రక్కలను కత్తిరించుకొను వారిందరినీ యావె శిక్షించును

అని యిర్మీయా 9:26 లో వ్రాయబడియున్నది. ఈ శిక్ష నేడు మీసములు గడ్డములు తీసివేసుకొను బోధకులకు కూడా కలుగును.

ఆది అపోస్తలులందరూ మీసములు గడ్డములు కలిగియున్నారు. వారంతా మెస్సీయను పోలి ఉన్నారు. నేటి బోధకులేంటి మీసములు గడ్డములు తీసివేసి స్త్రీల వలె జీవించుట? (స్త్రీకి మీసముగాని గడ్డముగాని వస్తే ఆమె ఉంచుకుంటుందా?) మరి ఈ బోధకులు స్త్రీలా? పురుషులా? పురుషుడు స్త్రీ వేషము వేయుట (ద్వితీ 22:5) హేయమని వీరికి తెలియదా? పైగా వాక్య ప్రకారం మీసము గడ్డము కలిగిన వారిని రౌడీలనుట ఎంత నీచమైన విషయము? పాతనిబంధనలోని భక్తులు, మెస్సీయ, అపోస్తలులు రౌడీలా? వాక్యము నెరిగిన బోధకులా? రౌడీలే మీసములు గడ్డములు పెంచుకుంటారని వాక్యంలో వీళ్ళెమైనా చూపించగలరా? అసలు మీసం గడ్డం లేనివాడు బోధకుడే కాదు. వాక్య వ్యతిరేకమైన ఫ్యాషన్ చేయువాడు అపవాది సంబంధి. అందులోకి ఆడంగివేషం వేయువారు అంటే మీసములు గడ్డములు గొరిగించుకొనువారు పరమతండ్రికే హేయులు. ఇట్టి బోధకుల విషయమై ప్రజలు అప్రమత్తంగా ఉండవలసిఉన్నది.

స్త్రీలవలె పురుషులు ఉండాలనుకున్నప్పుడు స్త్రీల వస్త్రధారణే పురుషులు కూడా ధరింపవచ్చును గదా! అక్కడెందుకుండదీ అనుకరణ? సృష్టికర్త యొక్క సృష్టికే వ్యతిరేక అర్థం చెప్పు వీరు సాతాను రాయబారులు. పురుషుడు స్త్రీగా ఉండరాదు. స్త్రీ పురుషుడుగా వ్యవహరించకూడదు. ఆడంగితనం (1కొరింథీ 6:9) కలిగినవారు పరలోకమునకు అర్హులు కారు. సాతాను సంస్థల్లో ఉన్న బోధకులు వాక్య వ్యతిరేకులు గనుక వారు మీసములు గడ్డములు చెక్కేస్తారు. కొన్ని సంస్థలలో మీసం గడ్డం పెంచుకొనుట నిషేధం. ఆడంగి వేషం వేస్తే బోధకుల పదవిని చేపట్టవచ్చు. అందుకే వారు పూర్తిగా చెక్కేస్తారు. వారు ఈ పని చేస్తూ పరమతండ్రికి హేయులుగా ఉంటారు. వాళ్ళ అవతారాన్ని బట్టే వాళ్ళు ఎవరో వాక్యమెరిగిన వారు తెల్సుకుంటారు. గనుక మీసం గడ్డం గొరిగివేయడమంటే ఫ్యాషనుకాదు సాతాను (ఓ బోధకుడా! వాక్య క్రారం నడవాలనుకుంటే మీసం గడ్డం ఉంచుకో, సాతాను ప్రకారంగా నడవాలనుకుంటే శుభ్రంగా చెక్కేసుకో/ గీసేసుకో)


వివరములకు వ్రాయండి సంప్రదించండి :

**A.O.T.L.E**

మలికిపురం - 533 253, ఫోన్ : 08862-227613, సెల్ : 9908831613